TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 122 | గురువారం, సెప్టెంబర్ 5, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

## ఉద్యోగుల విరాళం...

# రూ.230 కోట్లు

హైదరాబాద్: తెలంగాణ ఉద్యోగులు మానవత్వాన్ని చాటుకున్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి తమ జీతం నుంచి ఒకరోజు మూలవేతనాన్ని సిఎం సహాయనిధికి విరాళంగా అందచేశారు. అందులో భాగంగా సచివాల య ఉద్యోగులు కోటి రూపాయాల విరాళాన్ని ప్రకటించగా, తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రూ.100 కోట్లను, తెలంగాణ ఉద్యోగుల జేఏసి స్టీరింగ్ కమిటీ రూ.130 కోట్లను సిఎం సహాయనిధికి విరాళంగా ప్రకటించాయి. ఈ నేపథ్యంలోనే దాదాపు రూ.130 కోట్లను సిఎం సహాయనిధికి అందజేస్తున్నట్టు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టిఎన్జీఓ ప్రధాన కార్యదర్శి ముజీబ్‌లు మంగళవారం ఉదయం తీర్మానం చేశారు. ఈ నేపథ్యంలోనే ఉద్యోగుల మూల వేతనంలో ఒక రోజు జీతాన్ని (రూ.130 కోట్లను) ఇస్తున్నట్టు తెలంగాణ ఉద్యోగుల జేఏసి స్టీరింగ్ కమిటీ నాయకులు మారం జగదీశ్వర్, శ్రీనివాసరావు, ముజీబ్‌హుస్సేనీ, రవీందర్‌రెడ్డిలు మహబూబాబాద్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్‌ను కలిసి ఈ విషయాన్ని తెలియచేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి తీర్మాన కాపీని పంపించారు.



## యశోద హాస్పిటల్ గ్రూప్స్

# రూ. కోటి విరాళం

## భట్టికి చెక్కు అందజేత



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుతో వరద బాధితులను ఆదుకునేందుకు అపన్న హస్తాలు ముందుకు వస్తున్నాయి. దాతలు తమ శక్తిమేర ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందజేస్తున్నారు.. ఈ నేపథ్యంలోనే యశోద హాస్పిటల్ గ్రూప్స కోటి రూపాయల విరాళం ప్రకటించింది..విరాళం చెక్కును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆస్పత్రి ఆపరేటర్స్ చీఫ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి నేడు అందజేశారు. ఆపద కాలంలో దాతృత్వాన్ని చాటుకున్న యశోద హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ రావు, డైరెక్టర్లు సురేందర్రావు, దేవేందర్ రావులను ఉప ముఖ్యమంత్రి అభినందించారు.

## మున్నేరు వరద ప్రాంతాల్లో ముమ్మరంగా

# సహాయక చర్యలు

ఖమ్మం: మున్నేరు వరద ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టామని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో తమ్ముల పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా తుమ్మల మీడియాతో మాట్లాడారు. వరద ఉద్ధృతి తగ్గాక చురగ్గా పారిశుద్ధ్య పనులు



చేపడుతామని, పారిశుద్ధ్య విధుల్లో 600 మంది సిబ్బంది ఉన్నారని, పది డివిజన్లలో 7480 ఇండ్లు దెబ్బతిన్నాయని, ఇళ్లలో బురద తొలగించేందుకు ట్యాంకర్లు సహాయంతో నీళ్లు సరఫరా చేస్తున్నామని, గ్రామాల్లో 12 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఖమ్మంలో దెబ్బతిన్ని 197 విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టామని, సాయంత్రం కల్లా ముంపు ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు వస్తాయని తుమ్మల వివరించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్యారోగ్యశాఖను అప్రమత్తం చేశామన్నారు. ఖమ్మం, కొత్తగూడెం భద్రాద్రిలో భారీ వర్షాలు కురవడంతో వరదలు పోటెత్తాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోవడంతో ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరిగిన విషయం తెలిసిందే. గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో ఉద్ధృతంగా కిన్నెరసాని ప్రవాహిస్తుండడంతో ఏజెన్సీ వాసులు ఇబ్బందులు పడ్డారు. గుండాల, కొడవటంచ మధ్య ఏడు మెలికల వాగు ఉద్ధృతంగా ప్రవాహిస్తోంది. లోలెవల్ వంతెనపై ఉద్ధృతితో కొడవటంచ, పాలగూడెం, నాగారం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## వరద బాధితులకు కేంద్ర సాయం...


# మృతుల కుటుంబాలకు రూ.3లక్షలు

హైదరాబాద్: వరదల్లో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 3లక్షలు వస్తాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన రూ. 5లక్షల్లో కేంద్రం ఇచ్చే రూ. 3లక్షలు కలుపుకుని ఇస్తారా? లేదా? రాష్ట్ర ప్రభుత్వమే రూ. 5లక్షలు ఇస్తోందా? అనే విషయంపై క్లారిటీ లేదని కిషన్ రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వరద పరిస్థితులపై ఎప్పటికప్పుడు ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సమీక్ష చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. దెబ్బతిన్న రహదారులకు మరమ్మతు చేయాలని పీఎంవో ఆదేశించినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు కేంద్రం రూ.3 లక్షల పరిహారం ఇస్తుందన్నారు. జాతీయ విపత్తుగా ఎక్కడా ప్రకటించడం లేదని, అవసరమైతే ప్రధాని రాష్ట్రంలో పర్యటిస్తారని చెప్పారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి వారం రోజుల కంటే ఎక్కువ రోజులు ఉంటే రూ. 16వేలు, వారం లోపుల ఆస్పత్రిలో ఉంటే రూ. 4 వేలను ఆస్పత్రి ఖర్చులకు కేంద్రం ఇస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్డీఆర్ఎఫ్ నిధులతో బాధితులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యుటిలైజేషన్ నిధులపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు ఎలాంటి రిపోర్ట్ విడుదల చేయలేదని చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్ కింద రాష్ట్ర ప్రభుత్వం వద్ద రూ. 1300 కోట్లకు పైగా నిధులు ఉన్నాయని తెలిపారు. మరో రూ. 200 కోట్లు యూసీ నిధులున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి నివేదిక సమర్పిస్తే కేంద్ర ప్రభుత్వం దానికి తగిన నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని కిషన్‌రెడ్డి తేల్చిచెప్పారు. అంటు వ్యాధులు సోకకుండా మెడిసిన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# వరద బాధితులకు బిఆర్ఎస్ నేతల విరాళం: హరీష్ రావు

హైదరాబాద్: ఖమ్మం వరద బాధితులకు బిఆర్ఎస్ నేతలు విరాళం ఇస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు తెలిపారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంపిలు ఒక నెల జీతం విరాళం ఇచ్చారని వివరించారు. సిద్దిపేట పట్టణంలోని గాంధీ చౌరస్తా లో అమర్ నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే, హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం మేరకు నేతలు ఒక నెల జీతం విరాళం ఇస్తున్నామని ప్రకటించారు. ఖమ్మం వరదలపై కెసిఆర్ విచారం వ్యక్తం చేశారని, బాధితులకు సాయం అందించాలని కెసిఆర్ ఆదేశించారని, వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కష్టాల్లో ఉన్న వరద బాధితులకు సాయం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుగా ఉంటుందన్నారు. వరదల కారణంగా సర్వం కోల్పోయిన ప్రజలకు సహాయ సహకారాలు బిఆర్ఎస్ పార్టీ అందిస్తోందని హరీష్ తెలియజేశారు. ఖమ్మం వరద బాధితులకు సిద్దిపేట వాసులు సాయం చేసేందుకు ముందుకు వచ్చారని మెచ్చుకున్నారు. సిద్దిపేట నుంచి రేపు 6 లారీల్లో సామాన్లు పంపిస్తున్నామన్నారు. సహాయం చేయడంలో సిద్దిపేట వాసులు ఇంకా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.




అమర్ నాథ్ సేవా సమితి సేవలు దేశ వ్యాప్తంగా విస్తారించాయని, వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ప్రశంసించారు. అమర్ నాథ్ సేవా సమితి సభ్యులు 13 సంవత్సరాలుగా మంచు కొండల్లో సేవలు అందిస్తున్నారని హరీష్ రావు కొనియాడారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు సిద్దిపేట నిలయంగా మారిందని, ఇపుడు ప్రకృతి కోసం మట్టి వినాయకులు పంచుతున్నామని వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడాలని సకల కార్యాలకు విఘ్నేశ్వరున్ని మొదటగా పూజిస్తామని, ఆకర్షణ కన్నా ఆధ్యాత్మిక ముఖ్యం అని మట్టి గణపతే మహా గణపతి అని తెలియజేశారు.

## వరద బాధితులకు...

# భారీ విరాళం

## ప్రకటించిన చిరు

హైదరాబాద్: భారీ వర్షాలు కురవడంతో తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. ఎపిలోని విజయవాడలో భారీ ఎత్తున వరదలు ముంచెత్తడంతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. దీంతో వరద బాధితుల ఆదుకునేందుకు సినీ ప్రముఖులు ముందుకొచ్చారు. తెలుగు రాష్ట్రాలు ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల సహాయనిధికి చెరో రూ.50 లక్షలు ఇస్తున్నానని మెగాస్టార్ చిరంజీవి ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో వరద ప్రభావం వల్ల ప్రజలకు కలిగిన, కలుగుతున్న కష్టాలు నన్ను కలిచివేస్తున్నాయని చిరంజీవి తన ట్విట్టర్ ట్వీట్ చేశారు. పదుల సంఖ్యలో అమాయక ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరమని బాధను వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నిర్దేశంలో రెండు ప్రభుత్వాలు శాయశక్తులా పరిస్థితిని మెరుగు పరచడానికి కృషి చేస్తున్నాయని తెలిపారు. మనందరం ఏదో విధంగా సహాయక చర్యల్లో పాలుపంచుకోవాల్సిన అవసరం వుందని పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో భాగంగా రెండు రాష్ట్రా లో ప్రజల ఉపశమనానికి తోడ్పాటుగా నా వంతు కోటి రూపాయలు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్ కు చెరో 50 లక్షలు) విరాళంగా ప్రకటిస్తున్నానన్నారు. ఈ విపత్కర పరిస్థితులు తొందరగా తొలగిపోవాలని, ప్రజలంతా సురక్షితంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని చెప్పారు.

# ఐఎండీబీ ఐకాన్స్ ఓన్లీ సెగ్మెంట్‌లో కనిపించిన నేచురల్ స్టార్



హైదరాబాద్ : నేచురల్ స్టార్ గా పేరుపొందిన తెలుగు నటుడు నాని ఇటీవల ఐఎండీబీ ఐకాన్స్ ఓన్లీ సెగ్మెంట్ లో కనిపించారు. ఈ ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో నాని అనే తన ముద్దుపేరు గురించి, మరచిపోలేని ఫ్యాన్ ఇంటరాక్షన్ గురించి, భవిష్యత్తులో తను కలిసి పనిచేయాలని కలలు కనే నటులు, దర్శకుల గురించి ఇలా మరెన్నో విషయాల గురించి ఓపెన్ అయ్యారు. నేచురల్ స్టార్ అనే ట్యాగ్ రావడం గురించి అడిగినప్పుడు ఇది కేవలం ఒక ప్రత్యేకమైన పాత్ర కాదు, ఒక ప్రక్రియ అన్నారు. మొదట్లో తాను ఎంచుకున్న సినిమాలు, తాను అనుసరించిన నటనా శైలి వల్ల తనను అందరూ సహజ నటుడు అంటే నేచురల్ యాక్టర్ అని పిలవడం మొదలుపెట్టారన్నారు. జండా పై కపిరాజు దర్శకుడు మొదట నేచురల్ స్టార్ నాని అనే టైటిల్ కట్ పెట్టాడని, ఆ తర్వాత భలే భలే మగాడివోయ్ అనే బ్లాక్ బస్టర్ కామెడీకి కూడా నేచురల్ స్టార్ అనే టైటిల్ కూడా పెట్టాలనుకుంటున్నానని దర్శకుడు చెప్పాడు. మొదట్లో అతను జోక్ చేస్తున్నాడని అనుకున్నాను. కానీ, కొంత పట్టుబట్టి డైరెక్టర్ ఆ టైటిల్ ఉపయోగించాడు. ఇంకా ఆ సినిమా విజయం తర్వాత ప్రేక్షకులు ఆ ట్యాగ్ ను ఆదరించారు. మొదట్లో కొంత ఇబ్బందిగా అనిపించినా అభిమానుల ప్రేమ, సపోర్ట్ తనను ఆ ట్యాగ్ ని ఇష్టపడేలా చేసిందన్నాడు. దీంతో పాటు తనపై చెరగని ముద్ర వేసిన ఒక అభిమానితో జరిగిన సంభాషణను కూడా నాని గుర్తు చేసుకున్నారు.

## బిజెపి కోరుకున్నా, కోరుకోకపోయినా ఈ ప్రాంతానికి రాష్ట్ర హెూదా: రాహుల్ గాంధీ



కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జమ్మూ కాశ్మీర్‌లో తమ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. ఇండియా కూటమి సాయంతో తమ పార్టీ కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణ జరిగేలా చూస్తుందని రాహుల్ హామీ ఇచ్చారు. 'అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ముందే జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరించాలని ఆశించాం. కానీ బిజెపి సుముఖంగా లేదు. ఎన్నికలు ముందు నిర్వహించాలని బిజెపి కోరింది' అని ఆయన చెప్పారు. 'బిజెపి కోరుకున్నా, కోరుకోకపోయినా ఈ ప్రాంతానికి రాష్ట్ర హెూదా తిరిగి వచ్చేలా చూస్తాం. రాష్ట్ర హెూదా పునరుద్ధరణ జరిగేలా ఇండియా కూటమి పతాకం కింద ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం' అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ స్పష్టం చేశారు. రామ్‌బన్ జిల్లా బనీహాలల అసెంబ్లీ నియోజకవర్గంలోని సంగల్దాన్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. ఈ నెల 18న తొలి విదతగా మరి 25 అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు బనీహాల్‌లో పోలింగ్ జరుగుతుంది. కాంగ్రెస్ తరఫున వికార్ రసూల్ వనీ పోటీ చేస్తున్నారు.


## రేపిస్టుల పుంసత్వాన్ని నాశనం చేయడమే సరైన శిక్ష : కెసి త్యాగి



కోల్‌కతాలో పోస్టు గ్రాడ్యుయేట్ ట్రెయినీ డాక్టర్ హత్యాచార ఘటన దరిమిలా మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో రేపిస్టులకు వృషణాలు తొలగించడమే సరైన శిక్షని జనతాదళ్(యునైటెడ్) సీనియర్ నాయకుడు కెసి త్యాగి సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేగాక రేప్ కేసులలో నెలరోజుల్లోపలే బాధితులకు సత్వర న్యాయం లభించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. బుధవారం పిటిఐ వార్తాసంస్థతో ఆయన మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలకు పాల్పడేవారికి కఠినాతి కఠినమైన శిక్షలు పడాలని, వారి వృషణాలను తొలగించడమే అటువంటి నేరాలకు సరైన శిక్షని అన్నారు. కోల్‌కతాలో ట్రెయినీ డాక్టర్ హత్యాచార ఘటన, తదనంతరం దేశవ్యాప్తంగా చెలరేగిన నిరసనల గురించి ప్రశ్నించంగా అత్యాచారానికి పాల్పడినట్లు రుజువైన నేరస్థులకు కఠినమైన శిక్షలు ఉండాలని, చనిపోయేంతవరకు తాను చేసిన నేరానికి ఆ వ్యక్తి బాధను అనుభవించాలని త్యాగి చెప్పారు. ఈ విధమైన శిక్షలు పడితేనే మరొకఅటువంటి తప్పులు చేయరని ఆయన అభిప్రాయపడ్డారు. మీ డిమాండు వివాదాస్పదం కాదా అని ప్రశ్నించగా తాను మహిళా పక్షపాతినని ఆయన తన వాదనను మసర్థించుకున్నారు. అత్యాచార కేసులలో ఏళ్ల తరబడి విచారణ జరగకూడదని, నెలరోజుల్లోపలే తీర్పు రావాలని ఆయన అన్నారు. ఇటువంటి కేసు దర్యాప్తులో మహిళా పోలీసులు, మహిళా డాక్టర్లు, మహిళా న్యాయమూర్తులే భభాగస్వాములు కావాలని ఆయన సూచించారు. కోల్‌కతా ఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వైఖరిని దురదృష్టకరంగా అభివర్ణించిన త్యాగి గత మంగళవారం బెంగాల్ అసెంబ్లీ ఆమోదించిన అత్యాచార నిరోధక బిల్లుకు మద్దతు తెలిపారు.

## మేఘా నిర్లక్ష్యం!...

### - నీట మునిగిన వట్టెం పంప్‌హౌస్



**హైదరాబాద్/నాగర్‌కర్నూల్ :** పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం మోటార్లు వరద పాలయ్యాయి. నిర్మాణ సంస్థ మేఘా కంపెనీ నిర్లక్ష్యమే దీనికి కారణమని ఆ రోపణలు వస్తున్నాయి. ప్యాకేజీ 7, 8లలో నిర్మాణంలో ఉన్న టన్నెల్ పంపుహౌస్‌లోకి వరద నీరు చేరడంతో పంపుహౌస్‌లో మూడు మోటార్లు ము నిగిపోయాయి. 24 కిలోమీటర్ల మేర భూగర్భ ట న్నెల్‌లో నీరు చేరింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాల కారణంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 14.9 సెంటీమీటర్ల భారీ వర్షపాతం న మోదైంది.

నాగర్‌కర్నూల్ మండలం, శ్రీపురం గ్రా మ సమీపంలో నాగనూలు గ్రామ చెరువుకు దగ్గరలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా వాహనాలు వెళ్లేందుకు ఏర్పాటు చే సిన టన్నెల్ ద్వారం చెరువుకు సమాంతరంగా ఉండడమే ముంపునకు కారణంగా చెప్పవచ్చు. నాగనూలు చెరువుకు ఎగువ నుండి సుమారు 30చెరువులు, కుంటల ద్వారా వరద నీరు వచ్చి చేరుతోంది. భారీ వర్షాలకు అన్ని చెరువులు, కుం టలు అలుగు పారడంతో నాగనూలు చెరువులో గత నెల 31వ తేదీ రాత్రి చెరువు నిండి టన్నెల్‌లో కి నీరు క్రమక్రమంగా ప్రవహించింది. భారీగా వ రద రావడంతో టన్నెల్‌లోకి నీరు పెద్ద ఎత్తున చే రింది. గత మూడు రోజులుగా ప్యాకేజీ 7, 8లకు సంబంధించిన మెగా హెచ్‌ఈసి కంపెనీ ఇంజినీర్లు, అధికారులు నీటిని దారి మళ్లించే ప్రయత్నం చేసినా భారీ వరదతో సాధ్యం కాలేదు.

**70 శాతం పనులు పూర్తయినా....**

పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా మూడవ ఎత్తిపోతల పథకమైన వట్టెం వెంకటాద్రి పంపుహౌస్ పనులు 70 శాతం పూర్తయ్యాయి. మొత్తం మూడు మోటార్ల పనులు 70 శాతానికి పైగా పూర్తి కావడంతో సంబంధిత కాం ట్రాక్టు కంపెనీ వారు ఈ ఏడాది నవంబర్‌లో 3 మోటార్లకు డ్రైరన్‌కు లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. ఇదేక్రమంలో భారీ వర్షాలు రావడం వరద నీరు టన్నెల్‌లో చేరడంతో ప్రాజెక్టు పనులు మందగించే అవకాశాలు ఉన్నాయి. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా 7, 8 ప్యాకేజీలలో సాతాపూర్ నుంచి వట్టెం రిజర్వాయర్ వరకు 24 కిలోమీటర్ల మేర టన్నెల్ నిర్మాణం పూర్తైంది. ఇందులో 12 కిలోమీటర్లు సిమెంట్ లైనింగ్ వర్క్ కూడా పూర్తైంది. ప్రస్తుతం 24 కిలోమీటర్ల మేర టన్నెల్ మొత్తం నిండుకుంది. ఈ నీటిని తోడడానికి సుమారు 2 నెలల సమయం పట్టే అవకాశాలు కనిపిస్తోంది. 12 కిలోమీటర్ల మేర కేవలం తవ్వకం పనే పూర్తైంది. సిమెంట్ లైనింగ్ కాకపోవడంతో వర్షపు నీరు చేరడం వల్ల సొరంగం కూలితే భారీ నష్టంతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులకు ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా వట్టెం పంపుహౌస్ వరద నీటిలో మునిగిపోయిందని నెల రోజుల్లో నీటిని తోడి పనులను పునరుద్ధరిస్తామని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చీఫ్ ఇంజనీర్ పార్థసారధి రెడ్డి విలేకరులకు తెలిపారు. 7, 8 ప్యాకేజీ పనులను మెగా కంపెనీతో పాటు హెచ్‌ఈసి కంపెనీలు చేస్తున్నట్లు వివరించారు. ఈ ప్యాకేజీల కింద రూ.2100 కోట్ల విలువైన పనులు ఈ కంపెనీలు చేస్తున్నాయని అన్నారు. వట్టెం పంపుహౌస్‌లో మూడు మోటార్లు మునిగిపోయాయని తెలిపారు. ఉద్దండాపూర్‌లో 30 శాతం పనులు పూర్తయ్యాయని లక్ష్మీదేవిపల్లి వద్ద ఇంకా పనులు ప్రారంభం కాలేదని అన్నారు. కాంట్రాక్టు పొందిన కంపెనీలు ప్రభుత్వానికి ప్రాజెక్టును పూర్తి చేసి అందించే వరకు వారిదే బాధ్యత ఉంటుందని, ప్రభుత్వానికి ప్రజలకు ఎలాంటి భారం కాబోదని ఆయన అన్నారు.

## కంగనాకు బొంబాయి హైకోర్టు షాక్




ముంబై: ఎమర్జెన్సీ సినిమా విడుదలకు అత్యవసర ఆదేశాలు ఇవ్వడం కుదరదని బొంబాయి హైకోర్టు బుధవారం స్పష్టం చేసింది. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు అనుమతిని పరిశీలించాలని , ఈ నెల 18 వరకైనా విషయాన్ని తేల్చాలని పేర్కొంది. మధ్యప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులకు భిన్నంగా తమ ఆదేశాలు ఇవ్వలేమని తెలిపింది. నటి, బిజెపి ఎంపి కీలక పాత్రలో నటించి, దర్శకత్వం వహించిన ఎమర్జెన్సీ సినిమా వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాలో అత్యంత సున్నితమైన, సంక్లిష్టమైన అంశాలు ఉన్నాయని, మనోభావాలు దెబ్బతింటాయని పేర్కొంటూ కొన్ని సంస్థలు ఈ సినిమా విడుదల కోరుతూ పిటిషన్లు దాఖలు చేశాయి. సంబంధిత విషయంపై మధ్యప్రదేశ్ హైకోర్టు సెన్సార్ బోర్డుకు ఆదేశాలు వెలువరించింది. సినిమాకు ప్రదర్శన అనుమతిని ఇచ్చేముందు వెలువడ్డ అభ్యంతరాలను పరిశీలించాలని సెన్సార్ బోర్డుకు తెలిపింది. ఈ విషయంపై బొంబాయి హైకోర్టులోనూ కేసు విచారణ సాగుతోంది. మధ్యప్రదేశ్ హైకోర్టు వెలువరించిన ఆదేశాల నేపథ్యంలో తాము విడుదలకు వెంటనే ఉత్తర్వులు వెలువరించడం కుదరదని, అయితే సెన్సార్ బోర్డు నుంచి తక్షణ స్పందనకు సూచనలు వెలువరిస్తామని బొంబాయి హైకోర్టు తెలిపింది. న్యాయమూర్తులు బిపి కోలాబావాల్లా , ఫిర్దోష్ పూనీవాలాతో కూడిన ధర్మాసనం నుంచి విడుదలపై నిర్దిష్ట ఆదేశాలు వెలువడకపోవడంతో సినిమా నిర్మాతలకు నిరాశే ఎదురైంది. ఈ నెల 6వ తేదీ శుక్రవారం విడుదల కావల్సిన ఈ సినిమా ఇప్పటి పరిణామాలతో ఎప్పుడు విడుదలవుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. సినిమా విడుదలకు సెన్సార్ బోర్డుకు ఆదేశాలు వెలువరించాలని బొంబాయి హైకోర్టును సినిమా నిర్మాణ బాధ్యతల్లోని జి ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ ఆశ్రయించింది. సెన్సార్ బోర్డు సర్టిఫికెట్‌తో సిద్ధంగా ఉందని, అయితే శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందనే భయంతో దీనిని జారీ చేయడం లేదని నిర్మాతలు కోర్టుకు తెలియచేసుకున్నారు. అయితే వెనువెంటనే సినిమా విడుదలకు ఉపశమన ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు పేర్కొనడంపై నటి కంగనా రనౌత్ స్పందించారు. తన సినిమా ఎమర్జెన్సీకి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వకుండా తొక్కిపెడుతోందని విచారణ క్రమంలో హైకోర్టు తీవ్ర స్థాయిలోనే మండిపడిందని రనౌత్ తెలిపారు. మధ్యప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు లేకుండా ఉంటే తాము వెంటనే సినిమా విడుదల గురించి ఇప్పటికిప్పుడు సెన్సార్ బోర్డుకు ఉత్తర్వులు వెలువరించేవారమని ధర్మాసనం పేర్కొందని కంగనా చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నది రైటే: పవన్ కల్యాణ్

అమరావతి: ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు హైడ్రా. హైదరాబాదులో అక్రమ నిర్మాణాల అంతు తేల్చుతున్న ఈ వ్యవస్థ, కబ్జాదారుల పాలిట సింహస్వప్నంలా మారింది. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజయవాడ వరదలకు కారణమైన బుడమేరు గురించి మాట్లాడుతూ హైడ్రా ప్రస్తావన తీసుకువచ్చారు. 'బుడమేరు పరీవాహక ప్రాంతం అంతా ఇళ్లు కట్టేశారు. ఈ విషయంలో సంబంధింత యంత్రాంగానికి, మున్సిపాలిటీకి, పంచాయతీలకు రెస్పాన్సిబిలిటీ ఉంది. హైడ్రా వంటి వ్యవస్థను తీసుకువచ్చి వీటన్నింటినీ తొలగించవచ్చు.






కానీ కొన్ని సమస్యలు వస్తాయి. హైదరాబాద్ లో చెరువులు, నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇళ్లు కట్టడం చూశాను. ఇబ్బందులు రావా అనుకునేవాడ్ని! అన్నీ కట్టేసిన తర్వాత కూల్చేయడం కాదు. ఇలాంటి వాటిని ముందే నివారించేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా అధికారులు వాళ్ల బాధ్యతను వాళ్లు నిర్వర్తించాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చాక అక్రమ నిర్మాణాలను కూలగొట్టేస్తామంటున్నారు. ఆయన చేస్తున్నది రైటే. అయితే మనం కూడా ఇలాగే వ్యవహరించాలంటే అనేక సామాజిక సమస్యలు, సామాజిక ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని పవన్ కల్యాణ్ వివరించారు.

వరద బాధితులకు మొత్తంగా రూ.6 కోట్లు విరాళం: తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు కోటి రూపాయలు ఇస్తానన్నారు. అలాగే ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు రూ.1 కోటి ఇస్తానని ప్రకటించారు. అలాగే ఏపీలోని 400 పంచాయతీలకు రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.4 కోట్లు ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు మొత్తంగా రూ.6 కోట్లు ఇస్తున్నారు.

తెలుగు రాష్ట్రాలకు రూ.10 లక్షలు చొప్పున జస్టిస్ ఎన్వీ రమణ సహాయం: రెండు తెలుగు రాష్ట్రాలకు రూ.10 లక్షలు చొప్పున మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ విరాళం అందచేశారు. ఢిల్లీ లో రెండు రాష్ట్రాల రెసిడెంట్ కమిషనర్లకు ఈ మేరకు బుధవారం చెక్కులు అందచేశారు. కష్ట కాలంలో మనకు చేతనైనంత సాయం చేయాలని ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ పిలుపు నిచ్చారు. సమాజం కోసం అందరూ ముందుకొచ్చి ఆదుకోవాలన్నారు. ఇద్దరు సీఎంల నిర్విరామ కృషికి మద్దతుగా నిలవాల్సిసిన అవసరం ఉందని జస్టిస్ ఎన్వీ రమణ తెలిపారు. కష్టాల్లో ఉన్న తెలుగు ప్రజలను ఆదుకోవాలని ప్రతి ఒక్కరినీ చేతులు జోడించి ప్రార్థిస్తున్నానన్నారు.

తెలుగు రాష్ట్రాలకు భువనేశ్వరి రూ.2 కోట్ల విరాళం: ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అర్థాంగి నారా భువనేశ్వరి కూడా రెండు తెలుగు రాష్ట్రాలకు రూ. 2 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ తరఫున తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ. కోటి చొప్పున విరాళం ఇస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ కష్ట సమయంలో ప్రజలకు అండగా నిలబడాలని, సంక్షోభంలో బాధితులకు అండగా ఉండడమే మనం వారికి చేసే అతిపెద్ద సాయమన్నారు. తెలంగాణ, ఆంధ్రాల్లో వచ్చిన వరదలు చాలా మంది జీవితాల మీద ప్రభావం చూపించాయని, అందుకే ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాన్ని ప్రకటించడం జరిగిందని, వరద ప్రాంతాల్లో రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలకు మా పూర్తి మద్దతు ఉంటుందని భువనేశ్వరి చెప్పారు. రూ.120 కోట్ల భారీ విరాళం ప్రకటించిన ఏపీ ఎన్జీవో: ఏపీ ఉద్యోగులు వరద బాధితుల సహాయార్థం భారీ విరాళం ప్రకటించారు. తమ ఒకరోజు వేతనాన్ని వారు విరాళంగా ఇచ్చారు. ఏపీ ఎన్జీవో జేఏసీ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.120 కోట్ల విరాళం అందించింది. ఈ మేరకు ఏపీ ఎన్జీవో నేతలు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబును నాయుడును కలిసి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఏపీ ఎన్జీవో జేఏసీని అభినందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు అన్ని రంగాల వరకు ముందుకు వస్తున్నారని తెలిపారు. వరద బాధితులకు ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటామని స్పష్టం చేశారు.

## తగ్గింపు ధరలకే హెల్మెట్లు

న్యూఢిల్లీ: కేవలం హెల్మెట్లు ధరించక పోవడం వల్లనే రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది మరణిస్తున్నారని, ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహన తయారీదారులు వాహన కొనుగోలుదారులకు తగ్గింపు ధరకు లేదా సహేతుకమైన ధరలకు హెల్మెట్లను అందించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2022 లో హెల్మెట్ ధరించక పోవడం వల్లనే రోడ్డు ప్రమాదాల్లో 50,029 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అందువల్ల వాహన కొనుగోలుదారులకు హెల్మెట్‌లపై కొంత డిస్కౌంట్ ఇవ్వగలిగితే ప్రజల ప్రాణాలను కాపాడగలమనిపిస్తోందని మంత్రి వాహనతయారీ దారులను అభ్యర్థించారు. పాఠశాల బస్సులకు కూడా పార్కింగ్ ఏర్పాటుకు సంబంధించి ఒక ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మోటారు వాహనాల (సవరణ) చట్టం ,2019 ట్రాఫిక్ నేరాలపై భారీగా పెనాల్టీలను అమలు చేసిందని, వాస్తవానికి దీన్ని సమర్థంగా అమలు చేయడం కూడా పెద్ద సవాలుగా ఉందన్నారు. దేశంలోని ప్రతి తాలూకాలో డ్రైవింగ్‌స్కూల్ ప్రారంభించాలన్నది తన ఆశయమని తెలిపారు. "అనుకోని గాయాల నివారణకు జాతీయ వ్యూహం" పేరున ఆరోగ్య మంత్రిత్వశాఖ నుంచి విడుదలైన కొత్త నివేదిక ప్రకారం దేశం లోని రోడ్డు ప్రమాదాల్లో అనుకోని గాయాల వల్లనే చాలా మంది చనిపోతున్నారని, ఈ మరణాల్లో 43 శాతం కన్నా ఎక్కువ దీనివల్లనే అని తేలింది.



## సంపాదకీయం

గురువారం, సెప్టెంబర్ 5, 2024

# అమ్మ కడుపులోనే... సంరక్షణ

గర్భధారణ... మహిళల జీవితంలో అతి మధురమైన ఘట్టం. తమకు పుట్టిన బిడ్డ పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటారు. కానీ, కొంతమందికి దురదృష్టవశాత్తు అవయవ లోపాలు, వంశపారంపర్య వ్యాధులు తదితర సమస్యలతో కూడిన బిడ్డలు జన్మించడం జరుగుతుంది. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లల గురించి బాధపడే దుస్థితి తలెత్తుతుంది. ఇలా పలురకాల అనారోగ్యాలు, లోపాలను గర్భంలో ఉన్నప్పుడే గుర్తించి వారికి తగిన చికిత్స అందించాలన్నా, లేదా నయంకాని సమస్యలు, లోపాలు ఉన్న పిండాన్ని గుర్తించి దాన్ని తొలగించాలన్నా%ౌ% కడుపులో బిడ్డ ఊపిరి పోసుకోకముందే పిండం ఆరోగ్యస్థితిని గుర్తించాల్సి ఉంటుంది. వయబిలిటీ స్కాన్‌లో ఫీటల్ (పిండం) గుండె కొట్టుకోవడం, దాని ఎదుగుదల గురించి తెలుసుకుంటారు. అంతేకాకుండా పిండం గర్భసంచిలో ఉందా లేదా, ఫాలోపియన్ ట్యూబులో ఉందా కూడా ఈ పరీక్షతో నిర్ధారించుకోవచ్చు. గర్భంలో ఉన్న పిండం పూర్తి ఆరోగ్య స్థితిని క్షుణ్ణంగా తెలుసుకుని, అవసరమైన చికిత్స అందించడాన్నే ఫీటల్ మెడిసిన్ అంటారు. ఈ ఫీటల్ మెడిసిన్ అనేది ప్రతి గర్భిణికి అవసరమా, దీని ద్వారా ఏయే సమస్యలను గుర్తించవచ్చు, ఎలాంటి చికిత్స అందించవచ్చు, దీనివల్ల కలిగే లాభాలు మొదలైన అంశాల గురించి తెలుసుకుందాం.. గర్భంలోనే పిండానికి చికిత్స అందించే విధానాన్ని ఫీటల్ మెడిసిన్‌గా పరిగణిస్తారు. ఇందులో భాగంగా శిశువు పిండదశలో ఉన్నప్పుడే స్క్రీనింగ్ చేస్తారు. దీంతో పుట్టబోయే శిశువుకు ఉండే సమస్యలు, భౌతిక లోపాలు, జన్యులోపాలు వంటివాటిని గుర్తించి నిర్ధారించవచ్చు. పది పదిహేనేండ్ల కింద ఈ విధమైన వెసులుబాటు లేదు. దీంతో చాలామంది తల్లిదండ్రులు బిడ్డ పుట్టిన తరువాత చికిత్స అందించడం, కొన్ని రకాల లోపాలతో జన్మించిన శిశువుల భవిష్యత్తు గురించి బాధపడటం జరిగిపోయేవి. కానీ, ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో పుట్టబోయే బిడ్డకు ఉన్న వ్యాధులు, లోపాలను గర్భంలో పిండదశలోనే గుర్తించవచ్చు. ఆ సమస్యలకు అవసరమైన చికిత్స కూడా పిండదశలోనే అందిస్తూ ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిచ్చే విధంగా చూడవచ్చు. పైగా తలసేమియా వంటి నయం చేయలేని సమస్యలు ఉన్న పిండాలను చట్టబద్ధంగా తొలగించే వెసులుబాటు ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఆరోగ్యంపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహన, తమ ఆరోగ్యంతోపాటు పుట్టబోయే బిడ్డల ఆరోగ్యంపై దృష్టిపెడుతున్న తల్లిదండ్రుల సంఖ్య పెరుగుతున్నది. దీంతో ఫీటల్ మెడిసిన్‌కు కూడా డిమాండ్ పెరుగుతున్నది.

**స్కానింగ్ కీలకం**

ఒకటి లో రిస్క్ గ్రూప్. రెండవది హై రిస్క్ గ్రూప్. వీరిలో కొన్ని స్కానింగ్ పరీక్షలు రెండు గ్రూపుల వారికి కూడా చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఎన్‌టీ, ఎనామలి స్కానింగ్‌లు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవసరమవుతాయి. ఫీటల్ మెడిసిన్‌లో అల్ట్రాసౌండ్ స్కానింగ్ అనేది అత్యంత కీలకం. ఇందులో వచ్చే ఫలితాలు స్కానింగ్ జరిపే ఆపరేటర్‌పై ఆధారపడి ఉంటాయి. అంటే స్కానింగ్‌ను సరైన పద్ధతిలో జరపాల్సి ఉంటుంది. అందుకోసం నిష్ణాతుడైన ఆపరేటర్ ఉండాలి. సాధారణంగా డయాగ్నోసిస్ అనేది సమస్యను మాత్రమే గుర్తిస్తుంది. కాని ఫీటల్ మెడిసిన్‌లో డయాగ్నోసిస్‌తోపాటు అవసరమైన సలహాలు, సూచనలు, కౌన్సెలింగ్, క్లినికల్ పార్ట్ వంటివి కూడా ఇమిడి ఉంటాయి. స్కానింగ్ రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి లో రిస్క్ గ్రూప్. రెండవది హై రిస్క్ గ్రూప్. వీరిలో కొన్ని స్కానింగ్ పరీక్షలు రెండు గ్రూపుల వారికి కూడా చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఎన్‌టీ, ఎనామలి స్కానింగ్‌లు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవసరమవుతాయి.

**లోరిస్క్ గ్రూప్ వారికి పరీక్షలు**

లోరిస్క్ గ్రూప్ వారికి 11- 13 వారాల్లో ఎన్‌టీ స్కాన్, 20-22 వారాల్లో మరో ఎన్‌టీ స్కాన్ చేయాల్సి ఉంటుంది. 11-13 వారాల్లో చేసే ఎన్‌టీ స్కాన్‌లో జెనెటికల్, క్రోమోజోమ్ లోపాలను గుర్తించవచ్చు.

**రిస్క్ గ్రూప్స్ అంటే?**

రుమాటో ఆర్థరైటిస్, ఆటోఇమ్యూన్ డిజార్డర్, డయాబెటిస్, ఊబకాయం, బీపీ, మేనరికం వివాహాలు, ఆలస్యంగా పెళ్లవడం, గుండె సమస్యలు, జెనెటికల్ డిజార్డర్స్ తదితర సమస్యలు ఉన్న మహిళలు రిస్క్ గ్రూప్ కిందికి వస్తారు. వీరందరికీ ప్రతి స్కానింగ్ కూడా చాలా ముఖ్యం. ఆయా స్కానింగ్స్‌లో ఫీటల్ స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. ఈ రిస్క్ గ్రూప్ వారికి 7- 8 వారాల్లో వయబిలిటీ స్కాన్ కూడా అవసరం. వయబిలిటీ స్కాన్‌లో ఫీటల్ (పిండం) గుండె కొట్టుకోవడం, దాని ఎదుగుదల గురించి తెలుసుకుంటారు. అంతేకాకుండా పిండం గర్భసంచిలో ఉందా లేదా, ఫాలోపియన్ ట్యూబులో ఉందా కూడా ఈ పరీక్షతో నిర్ధారించుకోవచ్చు.

# హైదరాబాద్ కు సెప్టెంబర్ టెన్షన్



హైదరాబాద్ : తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపిలేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్థమవుతోంది. ఇప్పటికే చాలా ప్రాంతాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలన్ని మునిగిపోయి.. ఇళ్లల్లోకి నీరు వచ్చేశాయి. ఇక.. హైదరాబాద్ నగరంలోని చాలా ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. అయితే.. ఈరోజు నుంచి సెప్టెంబర్ నెల మొదలవుతున్న నేపథ్యంలో.. హైదరాబాద్ ప్రజలు గజగజా వణికిపోతున్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ మాసం వచ్చిందంటే చాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకులు వెల్లదీస్తున్న నగరవాసులకు.. ఈసారి కూడా అదే భయం వెంటాడుతోంది. ఇప్పటివరకు కేవలం వరుణుడి భయమే ఉన్న నగరవాసులకు.. సెప్టెంబర్ సెంటిమెంట్ కూడా తోడవటంతో.. ఎప్పుడు ఏం జరుగుతుందోనని.. వణికిపోతున్నాయి. దానికి కారణం.. గతంలో వాళ్లు చూసిన భీకర పరిస్థితులే. హైదరాబాద్‌లో వచ్చిన ఉపద్రవాలు చాలా వరకు సెప్టెంబర్‌లోనే వస్తుండటం.. నగరవాసుల్లో భయానికి కారణవుతున్నాయి. 1908వ సంవత్సరంలో భాగ్యనగరంలో ఉన్న మూసీ నది మహోగ్రరూపం దాల్చడంతో.. నగరంలోని సగభాగం తుడిచిపెట్టుకుపోవటం ఇప్పటికీ నగరవాసులను భయపెడుతూనే ఉంటుంది. ఆ వరదలు కూడా సెప్టెంబర్ నెలలోనే రావటం గమనార్హం. ఈ క్రమంలోనే.. 2000, 2016 సంవత్సరాల్లోనూ సెంప్టెంబర్ నెలలో కుండపోత వర్షాలు హైదరాబాద్ నగరాన్ని అతలాకుతలం చేశాయి. కేవలం 1908, 2000, 2016 మాత్రమే కాదు.. హైదరాబాద్ చరిత్రలో సెప్టెంబర్ మిగిల్చిన చేదు అనుభవాలు ఇంకెన్నో ఉన్నాయంటున్నారు నగరవాసులు. 1591 నుంచి 1908 వరకు 14 సార్లు హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తాయి. 1631, 1831, 1903 సంవత్సరాల్లో భారీ వరదలతో భాగ్యనగరం అల్లాడిపోయింది. ఆ వరదలు.. పెద్ద ఎత్తున ధన నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా మిగిల్చాయి. 1908 సెప్టెంబరు వరదల్లో హైదరాబాద్ నగరంలోని ఏకంగా 2 వేల ఇళ్లు కొట్టుకుపోవటం.. 15 వేల మంది మృతి చెందటం.. 20 వేల మంది నిరాశ్రయులవటం.. ఇప్పటికీ నగర చరిత్రలో ఓ భీకర అనుభవమే. ఆ వరదల సమయంలో వారం రోజుల పాటు జనజీవనం స్తంభించిపోయింది. 1631లో కుతుబ్ షాహీ ఆరో పాలకుడు.. అబ్దుల్లా కుతుబ్ షా కాలంలో వచ్చిన వరదలకు భవనాలు ధ్వంసం అయ్యాయి. మూసీ నది చుట్టు ప్రక్కల ఉన్న ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. వేలాది మంది నిరాశ్రయులైనట్టు చరిత్ర చెప్తోంది. 1831లో అసఫ్ జాహీ నాలుగో మీర్ ఫరుకుందా అలీఖాన్ నాసరుదౌలా పాలనా సమయంలోనూ.. భాగ్యనగరంలో భారీ వరదలు వచ్చాయి. ఆ సమయంలో.. నిర్మాణంలో ఉన్న చాదర్‌ఘాట్ వంతెన కొట్టుకుపోయింది. ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ పాలనా కాలంలోనూ.. 1903లో సెప్టెంబర్ నెలలోనే భారీ వర్షాలకు హైదరాబాద్ నగరం అల్లాడిపోయింది. ఇలా... 1968, 1984, 2000, 2007, 2016, 2020 సంవత్సరాల్లోనూ భారీ వర్షాలు కురిసి మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. ఆయా సమయాల్లో జరిగిన బీభత్సానికి నగరమే సాక్షిగా నిలుచుంది. వేర్వేరు నెలల్లో వర్షాలు వచ్చినా.. సెప్టెంబర్‌లో వచ్చిన వర్షాలే బీభత్సం సృష్టిస్తుండటం గమనార్హం. అన్నింటా.. 1908వ ఏడాది మాత్రం హైదరాబాద్ చరిత్రలో ఎప్పటికీ మర్చిపోలేరు. సెప్టెంబరు 28వ తేదీ.. ఒక పీడ కలగా దాని ఆనవాళ్లు ఇప్పటికి భయపెడుతూనే ఉంటాయి. మూసీ నది ఏకంగా 60 అడుగుల ఎత్తున ప్రవహించి.. మహోగ్రరూపం దాల్చింది. 36 గంటల్లో 16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవడంతో.. హైదరాబాద్ ఆగమైపోయింది. మూసీ ప్రవాహం.. చాదర్‌ఘాట్ దాటి అంబర్‌పేట బుర్జు వరకు.. అటు చార్మినార్ దాటి శాలిబండ వరకు వరద పోటెత్తింది. ప్రాణాలు కాపాడుకునేందుకు వందల సంఖ్యలో ప్రజలు పేట్ల బుర్జుపైకి ఎక్కారు. కానీ.. మూసీ ఉద్ధృతికి పేట్లబుర్జు కూడా కొట్టుకుపోయి.. వందలాది మంది కొట్టుకుపోయాయి. ఆనాటి బీభత్సంలో.. వేల సంఖ్యలో నగరవాసులు మృత్యువాత పడ్డారు.

# వాయిస్ కమాండ్ తో ట్రైన్ టిక్కెట్స్

ముంబై : భారతదేశంలోని కస్టమర్‌లు ప్రస్తుతం యూపిఐ లావాదేవీలను వాయిస్ కమాండ్‌లను ఉపయోగించి లేదా వారి యూపిఐ ఐడి లేదా మొబైల్ నంబర్‌ని టైప్ చేయడం ద్వారా పూర్తి చేయగలుగుతున్నారు. ఈ క్రమంలో.. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్, స్వదేశీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ కోరోవర్ గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ఈ వాయిస్ కమాండ్ చెల్లింపు ఫీచర్‌ను ప్రారంభించింది. వివరాల్లోకెళ్తే..సాధారణంగా మనం రైలు టికెట్ బుక్ చేసుకోవాలంటే ఐఆర్సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్ ఓపెన్ చేయాలి.. అందులో తేదీ, ఏ ట్రైన్, ఎక్కడికి వెళ్లాలి, ఎక్కడ దిగాలి వంటి వివరాలు నింపాల్సి ఉంటుంది. అంతా అయ్యాక చివర్లో టికెట్ పేమెంట్ కోసం డెబిట్ కార్డు లేదా యూపిఐ పేమెంట్ కోసం ప్రాసెస్ ఉంటుంది. ఈ ప్రక్రియ నంతా యూజర్లు టైప్ చేస్తూ ఉండాలి. ఇప్పుడా సమస్య లేకుండా వాయిస్ కమాండ్‌తో రైలు టికెట్ బుకింగ్, టికెట్ పేమెంట్ చేసేయొచ్చు.దేశంలో యూపిఐటెక్నాలజీని నియంత్రిస్తున్న నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , ఇండియన్ రైల్వేస్, కో రోవర్ అనే టెక్నాలజీ కంపెనీ.. ఈ మూడు సంస్థలు కలిసి ముంబై లో జరిగిన గ్లోబల్ ఫిన్ టెక్ ఫెస్ట్ 2024 లో రైలు టికెట్ బుకింగ్ కోసం వాయిస్ తో యూపిఐ పేమెంట్ చేసేవిధంగా ఒక ఫీచర్‌ను లాంచ్ చేశారు. దీన్ని కన్వర్జేషనల్ వాయిస్ పేమెంట్స్ అని అంటారు. రైలు టికెట్ బుకింగ్ చేసుకునే యూజర్ తన యుపిఐ ఐడి, లేదా మొబైల్ నెంబర్‌ని వాయిస్‌తో చెప్పి టికెట్ పేమెంట్ సులువుగా పూర్తి చేయవచ్చు.




ఈ సిస్టమ్ మొబైల్ నెంబర్ తో డిఫాల్ట్ గా లింక్ ఉన్న యుపీఐ ఐడీని కనెక్ట్ చేసి సంబంధిత యూపీఐ యాప్ పేమెంట్ ప్రారంభిస్తుంది. ఈ కొత్త వాయిస్ కమాండ్ ఫీచర్ లోని ఏఐ అసిస్టెంట్ ఆస్క్ దిశతో లింక్ అయి ఉంటుంది. యూజర్లు టికెట్ బుక్ చేసుకోవడం కోసం పేమెంట్ చేసే సమయంలో ఈ ఫీచర్ పనిచేస్తుంది. ప్రపంచంలోనే మొట్టమొదటి వాయిస్ కమాండ్ టికెట్ బుకింగ్ ఏఐ ఫీచర్ ఇది. సులభంగా లావాదేవీలు పూర్తి చేయడం కోసం యూజర్ ఫ్రెండ్లీగా దీన్నీ తీర్చిదిద్దారు. ఈ ఏఐ టెక్నాలజీ వాయిస్ అసిస్టెంట్ హిందీ, గుజరాతీ, సహా ఇతర భాషల్లో కూడా అందుబాటులోకి ఉంటుంది. యూపీఐ పేమెంట్‌తో పాటు క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్, వాలెట్స్, ఇలా అన్ని రకాల పేమెంట్స్ కూడా ఈ వాయిస్ ఫీచర్ ద్వారా పూర్తిచేసే విధంగా రూపొందించారు.

# లివింగ్ రిలేషన్ షిప్... గర్భం వస్తే నాకు సంబంధం లేదునెట్టింట్లో వైరల్ అవుతున్న కండిషన్స్



**ముంబై :** పెళ్లి పేరుతో తనను మోసం చేయడమే కాకుండా.. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఓ ప్రభుత్వ ఉద్యోగిపై యువతి కేసు పెట్టింది. దీంతో ఈ కేసులో అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు ప్రారంభించిన నిందితుడు.. అందుకు లాయర్‌ను సంప్రదించాడు. తాను ఆమెను మోసం చేయలేదని, ఇద్దరం లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నామని వివరించాడు. అంతేకాదు, సహజీవనం కోసం తమ మధ్య కుదిరిన ఒప్పందం బయటపెట్టిన అతడు... అందులోని ఒక కండిషన్ ప్రకారం తనపై కేసు చెల్లదని పేర్కొనడం గమనార్హం. కానీ, ఆ ఒప్పంద పత్రంపై తాను సంతకం చేయలేదని, అది ఫోర్జరీ చేశాడని సదరు యువతి వాదిస్తోంది. దీంతో నిజానిజాలను నిగ్గుతేల్చేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటన దేశ ఆర్థిక రాజధాని నగరం ముంబయిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వయోధికులకు సంరక్షకురాలిగా పనిచేస్తోన్న 29 ఏళ్ల యువతి..ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తోన్న 46 ఏళ్ల వ్యక్తితో సహజీవనంలో ఉంది. తనను పెళ్లి చేసుకుంటానని అతడు మోసం చేశాడని, పలుమార్లు అత్యాచారం చేశాడంటూ ఆమె ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో అతడిపై అత్యాచారం, మోసం తదితర సెక్షన్ల కింద కేసు నమోదయ్యింది. అయితే, నిందితుడు తమ మధ్య కుదిరిన ఒప్పంద పత్రాన్ని బయటపెట్టాడు. అంతేకాదు, తన తరఫున లాయర్‌ను కూడా పెట్టుకున్నాడు. ఇద్దరూ ఓ అవగాహనకు వచ్చిన ఒప్పందం కుదుర్చుకున్నారు కాబట్టి ఈ కేసు కుట్రపూరితమని అతడి తరఫున లాయర్ వాదించారు. కానీ, ఆ సంతకం తనది కాదని ఆ యువతి వాదించడం గమనార్హం. లివ్ ఇన్ రిలేషన్‌షిప్‌లో కుదుర్చుకున్న ఈ ఒప్పందంలో ఏడు కండిషన్లు పెట్టుకున్నారు. ఆ అగ్రిమెంట్ నిబంధన ప్రకారం.. 2024 ఆగస్టు 1 నుంచి 2025 జూన్ 30 వరకు కలిసుండాలని నిర్ణయించుకున్నారు. అలాగే, రిలేషన్‌లో ఉన్నప్పుడు పరస్పరం లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం, కేసులు పెట్టుకోవడం చేయరాదు. మూడో పాయింట్‌గా సహజీవనంలో భాగంగా అతడి ఇంట్లోనే ఆమె ఉండాలి. భాగస్వాముల్లో అవతలి వ్యక్తి వైఖరి నచ్చకపోతే నెల రోజులు ముందు నోటీసు పీరియడ్ ఇచ్చి తర్వాత విడిపోవచ్చు. ఒకవేళ, ఆమె గర్భం దాల్చితే అందుకు తాను బాధ్యుడు కాదని మరో పాయింట్లో రాసుకున్నారు. అలాగే, ఇరువురి తరఫు బంధువుల రాకపోకలపై ఆంక్షలు, మానసిక ప్రశాంతత భంగం వాటిల్లకుండా చూసుకోవడం వంటివి అగ్రిమెంట్‌లో చేర్చారు. దీని నోటరీ కూడా చేయించడం గమనార్హం. ప్రస్తుతం ఈ అగ్రిమెంట్‌పై నెట్టింట చర్చ మొదలైంది. ఈ కేసులో నిందితుడికి ట్రయల్ కోర్టు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. అలాగే, ఒప్పందంలోని వాస్తవాలను నిర్ధారించాలని, బాధితురాలు ఆరోపిస్తున్నట్టు ఆమె సంతకమేనా? కాదా? అనేది తేల్చాలని పోలసీ?లకు ఆదేశాలు జారీచేసింది. విచారణ పూర్తిచేసిన తర్వాత పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. అంత వరకు నిందితుడిపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని తెలిపారు.

# 2028 టార్గెట్‌గా కమలం అడుగులు



**హైదరాబాద్ :** నాలుగున్నరేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి? 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్‌గా పావులు దుపుతున్నారు కలమం పార్టీ అగ్రనేతలు. పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన చేస్తున్నారు. సామాజిక సమీకరణలతో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్న కమలనాథులు? తెరచాటుగా మంత్రాంగం నడుపుతూ ప్రత్యర్థులను దెబ్బతీయాలని వ్యూహం రచిస్తున్నట్లు చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని 56 చోట్ల ప్రభావం చూపింది. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రెండు రెట్ల బలం పుంజుకుని అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ? లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. తాను రాజకీయ పార్టీలకు దూరమని మంద కృష్ణమాదిగ చెబుతున్నా, ఆయనను ఎలాగైనా ఒప్పించాలనేది కమలనాథుల ఆలోచనగా కనిపిస్తోందంటున్నారు. ఇక ఇదే సమయంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్యపైనా బీజేపీ ఫోకస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఏపీ నుంచి వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్.కృష్ణయ్య? ఆ పార్టీని వీడతారని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి 11 మంది ఎంపీలు ఉండగా, ఇప్పటికే ఇద్దరు రాజీనామా చేశారు. ఇక మిగిలిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. బీసీ సంఘాల నేతగా కృష్ణయ్యకు తెలంగాణలో గుర్తింపు ఉంది. గతంలో ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడిగానూ ఆయన పనిచేశారు. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా? వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు. వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. వైసీపీ ఎంపీల పార్టీ ఫిరాయింపులపై ఒకరిద్దరు ఖండించినా, ఆర్.కృష్ణయ్య మాత్రం ఇప్పటివరకు తన స్పందన తెలియజేయలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. మొత్తానికి ఎంఆర్‌పీఎస్ నేత కృష్ణ మాదిగ, బీసీ నేత ఆర్.కృష్ణయ్య ద్వారా మిషన్ 2028 కంప్లీట్ చేయాలనే బీజేపీ వ్యూహమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. తెలంగాణలో బీసీ జనాభా ఎక్కువ.. అదే సమయంలో ఎస్సీల్లో మాదిగల ఓట్లు అధికం.. దీంతో ఈ రెండు వర్గాలు తమతో కలిసి నడిస్తే అధికారం కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కానదేది కమలనాథుల వ్యూహం. అనుకున్న విధంగా అంతా పక్కాగా జరుగుతుందా? లేదా? అనేదే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం? ఇప్పటికే తన రాజకీయ ప్రవేశంపై మంద కృష్ణమాదిగ స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఆర్.కృష్ణయ్య స్పందన ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

# లిక్కర్ మాల్ లెక్కలు తీస్తున్నారు

**హైదరాబాద్ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని టానిక్ లిక్కర్ మాల్‌ను ఎక్సైజ్ అధికారులు మూసివేయించారు. ఆ మాల్ లైసెన్స్ గడువు ముగియటంతో మాల్‌ను మూసేశారు. పొడిగించేందుకు మాల్ నిర్వహకులు అర్జీ పెట్టుకున్నా... అధికారులు నిరాకరించారు. గత ప్రభుత్వం హయంలో ఈ లిక్కర్ మాల్ కోసం అనేక రాయితీలు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. కోట్ల రూపాయల పన్నులు ఎగ్గొట్టారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ టానిక్ చైన్ బీఆర్ఎస్ ఫ్యామిలీలోని ఓ కీలక సభ్యుడి బినామీ సంస్థ అని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాల్ మూసివేత చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో 2016 అక్టోబరు 26న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలైట్ షాప్ రూల్స్-2016 పేరుతో ఓ జీవో తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం ఏర్పాటయ్యే మద్యం దుకాణాల్లో ఫారెన్ వైన్, ఫారెన్ లిక్కర్, ఫారెన్ బీరుతో పాటు ఇండియన్ మేడ్ ప్రీమియం లిక్కర్, వైన్‌లు అమ్ముకోవచ్చునని జీవోలో స్పష్టం చేశారు. టానిక్ మద్యం దుకాణానికి విదేశాల నుంచి మద్యం దిగుమతి చేసుకునేందుకు వెసులుబాటు ఇచ్చినప్పటికీ, ఆ సరకును టీఎస్‌బీసీఎల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అక్కడ లేబులింగ్ చేయించుకోవాల్సి ఉంటుంది. అలా చేసినట్లయితే 70 శాతం వ్యాట్ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చేస్తుంది. కానీ ఇక్కడ టానిక్ మద్యం దుకాణానికి ఎలైట్ షాపు పేరుతో ఇచ్చిన జీవోలో దుకాణం నిర్వహకులకు అనుకూలంగా అనేక వెసులుబాట్లు కల్పించారు. జూబ్లీహిల్స్ చిరునామాతో అమిత్ రాజ్ లక్ష్మారెడ్డి పేరున ఈ టానిక్ మద్యం దుకాణం లైసెన్స్ ఉంది. సాధారణ మద్యం దుకాణానికి లైసెన్స్ ఫీజు రూ. 1.10 కోట్లు ఉండగా.. టానిక్ దుకాణం లైసెన్స్ ఫీజు మాత్రం రూ. 1.25 కోట్లుగా ఉంది. అయితే ఈ టానిక్ మద్యం షాపుకు అనుబంధంగా మరో 9 వైన్ దుకాణాలు ఇదే బ్రాండ్ పేరుతో హైదరాబాద్ నగరంలో ఏర్పాటయ్యాయి. ఈ టానిక్ మద్యం దుకాణం ఏర్పాటు తెర వెనుక, గత ప్రభుత్వానికి చెందిన పెద్దల హస్తం ఉందని.. ఆరోపణలు ఉన్నాయి. ఎటువంటి వ్యాట్ చెల్లించకుండా ప్రభుత్వానికి నష్టం కలిగేలా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. సదరు లక్ష్మారెడ్డి ఓ బీఆర్ఎస్ కీలక నేతకు బినామీగా ఉన్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు గత కొన్ని నెలల క్రితం తనిఖీలు నిర్వహించి. ఆయా దుకాణాల్లో లభ్యమైన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. టానిక్ దుకాణం ఒక్కటే రూ. 1000 కోట్లకు పైగా వ్యాపార లావాదేవీలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వానికి నష్టం చేకూర్చేలా పన్ను ఎగవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా టానిక్ మద్యం దుకాణం గడువు ముగియటంతో అధికారులు మూసేయించారు.

# అదిలాబాద్ కు దారేదీ నిలిచిపోయిన రాకపోకలు



**అదిలాబాద్ :** ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో వందలాది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరదల ఉధృతికి రోడ్లు తెగిపోయి వలుచోట్ల వంతెనలు కొట్టు కుపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు చేయడంతో పరిసర గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తర లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఎగువ మహారాష్ట్ర వర్షాలకు తోడు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు సాగునీటి ప్రాజెక్టు జలాశయాలన్నీ ఉగ్రరూపాన్ని తలపిస్తున్నాయి. కడెం ప్రాజెక్టు లోకి ఊహించని విధంగా భారీగా వరద నీరు చేరడంతో ప్రమాదాన్ని పసిగట్టిన ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. సోమవారం ఉదయమే 18 గేట్లు ఎత్తివేసి 2 లక్షల 19 వేల క్యూసెక్కుల నీటిని గోదావరి లోకి వదిలి ఊపిరి పీల్చుకున్నారు. కడెం ప్రాజెక్టు నీటిమట్టం 700అడుగులకు గాను 690 అడుగుల స్థాయిలో మెయింటేన్ చేస్తున్నారు. కడెం ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని, ప్రాజెక్టు గేట్లు సురక్షితంగా ఉన్నాయని ఇరిగేషన్ ఈ రాథోడ్ విట్టల్ తెలిపారు.శ్రీపాద ఎల్లంపల్లిలోకి భారీ వరద మంచిర్యాల జిల్లా శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలోకి భారీ వరద నీరు చేరడంతో పరిసర గ్రామాల ప్రజలను అధికారులు అలర్ట్ చేశారు. రికార్డు స్థాయిలో 5 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలిపెట్టారు. గుండి వాగు ఉధృతంగా ప్రవహించడంతో 22 గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. కొమురం భీం జిల్లా మాలనుకొంది వంతెన వరద ఉధృతికి కొట్టుకు పోయి 30 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. నిర్మల్ డివిజన్లోని బైంసా పట్టణంతోపాటు తానూర్ కుబీర్ మండలాల్లో పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.ఎగువ మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి, పెన్ గంగా, ప్రాణహిత నదులు పొంగిపొర్లు తున్నాయి. జైనథ్ మండలం సరిహద్దులోని పెనుగంగా వంతెనకు కొద్ది అడుగుల దూరంలోనే వరద ఉధృతి పెరగడంతో జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వరద తాకిడి ప్రాంతాలను సందర్శించారు. నీట మునిగిన పంటలను ఆయా ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఫసల్ బీమా యోజన ద్వారా రైతులను ఆదు కోవాలని డిమాండ్ చేశారుఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం కురిసిన వర్షాలు వరదలకు జనం అవస్థలు పడ్డారు. చాలా చోట్ల రోడ్లు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లో లెవెల్ వంతెనల మీదుగా ప్రవాహం కొనసాగింది. అనేక చోట్ల పంటలు నీటి మునిగాయి. నివాస గృహాల్లోకి చుట్టూ వరద చేరింది. అనేక ఇల్లు నీలమట్టమయ్యాయి. మురుగు కాల్వలు, రోడ్లు అనే తేడా లేకుండా వరద ప్రవాహం కొనసాగింది. తాత్కాలిక రోడ్లు అనేకసార్లు కొట్టుకుపోయి రాక పోకలకు అంతరాయం ఏర్పడిందినిర్మల్ జిల్లా పరిధిలోని రెడ్డన్న ప్రాజెక్టులో ఈగోపంద నుండి వరద వస్తుండడంతో సుమారు 12000 పైచిలుకు క్యూసెక్కుల ఎవరిదనీరు దిగువన శుద్ధ వాగులోకి వదిలారు. ప్రాజెక్టు మొత్తం నీటి సామర్థ్యం 358.70 మీటర్లు కాగా ప్రస్తుతం అదే స్థాయిలో ఉందని డిఈ అనిల్ కుమార్ జాదవ్ పేర్కొన్నారు.ఖానాపూర్ మండలంలోని సదర్ మార్ట్ అనకట్ట లోకి ఎస్సారెస్పీ గేట్లు తెరవడంతో భారీ స్థాయిలో నీరు చేరుతుంది, ఆనకట్ట సైడ్ వాల్ల నుంచి పైకి ఉప్పొంగి ప్రవహిస్తుంది. సామర్థ్యాన్ని మించి వరదరావడంతో సుమారు 50000 పైచిలుకు వరద నీరు గోదావరిలోకి వెళుతున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడించారు. మామడ మండలంలో గోదావరి పైన నిర్మించిన సదరమాట్ బ్యారేజీ 55 గేట్లకు గాను 48గేట్లు తెరిచి ఉంచారు. వచ్చిన నీరు వచ్చినట్లు వదిలేస్తున్నారు.నిర్మల్ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు స్వర్ణ ప్రాజెక్టులోకి భారీగా వరద నీ చేరుతుంది. పూర్తిస్థాయి నీటిమట్టం 1183 అడుగులు ఉండగా వరద నీరు ప్రాజెక్టు సామర్థ్యాన్ని మించి రావడంతో గేట్లు ఎత్తి 20 వేల క్యూసెక్కుల నీరును కిందికి వదులుతున్నారు.

# పార్టీ మార్పుపై ఆచితూచి అడుగులు



వరంగల్ : బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు?. హస్తం పార్టీలో ఎదురుదెబ్బలే తగులుతున్నాయని ప్రచారం జరుగుతోంది. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా బీఆర్ఎస్ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వలస రాగా, ఒకరిద్దరికి తప్ప మిగిలిన చోట.. ఎమ్మెల్యేలను స్థానిక కాంగ్రెస్ నేతలు కలుపుకుని పోవడం లేదనే వాదన వినిపిస్తోంది. ఇలాంటి చోట వలస ఎమ్మెల్యేలతో స్థానిక నేతలకు సమన్వయం చేయాల్సిన పార్టీ.. ఆ పని చేయకపోవడంతో రానురాను సమస్య జటిలం అవుతోందని అంటున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై కాంగ్రెస్ కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని ఇందుకు ప్రధాన ఉదాహరణగా చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారిలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి వర్గం సహాయ నిరాకరణ చేస్తోంది. అదేవిధంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి నియోజకవర్గ ఇన్‌చార్జి సరితతో పొసగడం లేదు. చేవెళ్లలోనూ పార్టీ ఇన్‌చార్జి భరత్‌తో ఎమ్మెల్యే యాదయ్య వర్గానికి గ్యాప్ కంటిన్యూ అవుతోంది. సీనియర్ నేత పోచారం శ్రీనివాస్‌రెడ్డికి పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవీందర్‌రెడ్డికి మధ్య రాజీ కుదరలేదని ప్రచారం జరుగుతోంది. ఇక ఖైరతాబాద్‌లోనూ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఇన్‌చార్జి విజయారెడ్డి వర్గాల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు.ఇలా ఒకరిద్దరు తప్పితే మిగిలిన ఎమ్మెల్యేలు అంతా పార్టీ ఇన్‌చార్జులతో ఇబ్బందులు ఎదుర్కొంటు ఉండటమే.. వలసలకు బ్రేక్ పడిందనే వాదన వినిపిస్తోంది. 26 మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా దక్కకుండా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుండగా, ఆయన లక్ష్యానికి గండి కొట్టేలా పార్టీ ఇన్‌చార్జులు ప్రవర్తిస్తున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. వలస ఎమ్మెల్యేలకు.. పార్టీ క్యాడర్‌కు మధ్య సమన్వయం కుదర్చాల్సిన పార్టీ విభాగం? అంతా సీఎం చూసుకుంటారులే అని వదిలేయడంతో రోజురోజుకు సమస్య తీవ్రమవుతోందంటున్నారు.ఇలాంటి సమస్యలను పార్టీ పరంగా పరిష్కరించాల్సివున్నప్పటికీ? పీసీసీ చీఫ్‌గా సీఎం రేవంత్‌రెడ్డే కొనసాగుతుండటం వల్ల.. ఆయన పార్టీ వ్యవహారాలపై ఫోకస్ చేయలేకపోతున్నారు. ఇదే సమయంలో వివాదాలను చక్కదిద్దేందుకు ఆయా జిల్లా మంత్రులు ప్రయత్నిస్తున్నప్పటికీ?. ఇన్‌చార్జులు లెక్క చేయడం లేదు. అలాంటి వారిపై చర్యలు తీసుకునే అధికారం మంత్రులకు కూడా లేకపోవడంతో ధిక్కార స్వరాలను అదుపు చేయలేకపోతున్నారని అంటున్నారు. జగిత్యాలలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్య రాజీ కుదర్చేందుకు ఆ జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రయత్నించినా, వృథా ప్రయాసే అయిందంటున్నారు. ఇక గద్వాలలోనూ మంత్రి జూపల్లికి ఎదురుదెబ్బే తగిలింది. తన శిష్యుడైన ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిని జూపల్లి కాంగ్రెస్‌లో తీసుకురాగా, ఆయన ఆధిపత్యాన్ని నిలదీస్తూ నిత్యం ఏదో రచ్చ చేస్తున్నారు పార్టీ ఇన్‌చార్జి సరిత.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌లో చేరికకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి భరోసాతో కాంగ్రెస్‌లోకి వెళ్లినా? స్థానిక కాంగ్రెస్ నేతలతో ఇబ్బందులు కంటిన్యూ అయితే?. ప్రయోజనం ఏముంటుందని ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గుతున్నట్లు చెబుతున్నారు. మరి ఈ పరిస్థితులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఎలా చక్కదిద్దుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# మేడారం వనంలో ఏం జరిగింది



**వరంగల్ :** పెద్ద గాలి వేసిందనుకోండి.. మన రోడ్డు మీద ఉన్న పది చెట్లలో ఒకటో రెండో పడిపోవడం సహజం. అదీ గాలివాటు వైపుగా పడిపోతాయి. సుడిగాలి వచ్చిందనుకోండి.. దాని పరిధిలో ఓ వంద చెట్లు పడిపోవడం సాధ్యం. కానీ, రెండు గంటల్లో 50 వేల చెట్లు అదీ అడవి మధ్యలో పడిపోవడం సాధ్యమేనా? అసలు అడవి మధ్యలో అన్ని చెట్లు పడిపోవడం అనేది మనం చెప్పుకున్నంత సులువేనా? కానీ, ఏటూరునాగారం దగ్గరలో కేవలం రెండు గంటల్లో దాదాపు 50వేల అరుదైన చెట్లు పడిపోయాయట. ఇది మీరు నమ్మగలరా? కానీ, నమ్మాల్సిందేనని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. రెండు వందల హెక్టార్లలో రెండు కిలోమీటర్ల లైన్ లో దాడ్పు 50 వేల చెట్లు పడిపోయాయి. అత్యంత వింత గొలుపుతున్న ఈ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం దగ్గరలోని తాడ్వాయి –మేడారం గ్రామాల మధ్య జరిగింది. ఈ చెట్లు ఏమైపోయాయి అని అడిగిన ప్రశ్నకు అటవీశాఖ అధికారులు ఉలిక్కి పడి సమాధానాలు వెతుక్కునే పనిలో పడ్డారు. ములుగు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ జాదవ్ ఆగస్టు 31 సాయంత్రం 5:30 ? 7:30 గంటల మధ్యలో తాడ్వాయి–మేడారం రోడ్డులోని దాదాపు 50 వేల అరుదైన జాతుల చెట్లు పడిపోయాయి. వీటిలో నల్లమద్ది, తెల్లమద్ది, ఎగిస, జువ్వి, నారెప, మారేడు, నేరేడు, ఇప్ప వంటి మిశ్రమ జాతుల చెట్లు ఉన్నాయి. ఇలా ఒక్కసారిగా చెట్లు పడిపోవడానికి కారణం ఏమిటో తెలియరాలేదని రాహుల్ జాదవ్ చెప్పినట్టు ఆ కథనం పేర్కొంది. ఈ విషయంపై వాతావరణ శాఖ ? నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లను రీసెర్చ్ చేయవలసినదిగా కోరినట్టు ఆయన వివరించారు. ఇలా ఒకేసారి అన్ని చెట్లు పడిపోవడానికి కారణం అధికారులు చెప్పలేకపోతున్నారు. కానీ, అరుదైన వాతావరణ అపరిస్థితుల్లో ఇలా జరిగే అవకాశం ఉండొచ్చు. కానీ, అది చాలా తక్కువ. దీంతో అసలు అక్కడ ఆ చెట్లు పడిపోయాయా/ పడగొట్టారా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. అన్ని వేల చెట్లను స్మగ్లింగ్ చేయడం కోసమే నరికి వేసి ఉండవచ్చని భావిస్తున్నారు. అసలు అటవీ అధికారులు ఇలా ఎలా జరిగిందో తెలియదని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎవరి జేబులు నింపడం కోసం ఆ చెట్లన్నీ కిందకు పడిపోయాయో అనే సందేహాలు స్థానికంగా వ్యక్తం అవుతున్నాయి. ఆ చెట్లను ఎవరు నరికారో తెలీదు. కానీ, చెట్లు పడిపోయాయి. దెయ్యాలు ఏమైనా వచ్చి పడగొట్టేశాయా అని అధికారులను ఉద్దేశించి చాలామంది ప్రశ్నిస్తున్నారు.

# తెలంగాణలో వరద రాజకీయం




**ఖమ్మం :** నీట మునిగిన ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సందర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు మంగళవారం భారత రాష్ట్ర సమితి నాయకులు, మాజీమంత్రులు ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ముంపు ప్రాంతాలలో ప్రజలను పరామర్శించారు. మున్నేరు వరదను అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బాధితులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శిస్తున్న క్రమంలో.. ఆయన వాహనంపై కొంతమంది వ్యక్తులు రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో భారత రాష్ట్ర సమితి నేతలు గాయపడ్డారు. ఇందులో ఒకరికి కాలు విరిగింది. అతడిని పువ్వడ అజయ్ కుమార్ పరామర్శించారు. ఈ ఘటన మంచి కంటి నగర్ లో చోటుచేసుకుంది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారత రాష్ట్ర సమితి నేతలపై జరిగిన దాడిని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తప్పు పట్టారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దారుణమన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు..పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం వారిలో పేరుకుపోయిన అసహనానికి నిదర్శనమని కేటీఆర్ ఆరోపించారు."కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలకు సేవ చేయడం చేతకావడం లేదు. సాయం చేస్తున్న నేతలను చూసి ఓర్వలేక పోతున్నారు. అందువల్లే దాడులకు తెగబడుతున్నారు. ప్రభుత్వం ప్రజలను నిర్లక్ష్యం చేసింది. అందువల్లే వారికి మేము అండగా ఉంటున్నాం. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఇది మా తప్పా? ఇలాంటి దాడులు చేయడం సిగ్గుచేటు. ఈ ఘటనకు ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత తీసుకోవాలి. మాపై ఎన్ని దాడులు చేసినా సరే ప్రజలకు అండగా ఉంటాం. ప్రజల వద్దకు వెళుతూనే ఉంటాం. మమ్మల్ని ఎవరూ ఆపలేరు. కాంగ్రెస్ పార్టీకి చేతకావడం లేదు. దద్దమ్మ పాలన సాగిస్తోంది. ప్రజల మొత్తం గమనిస్తున్నారు. కచ్చితంగా వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతారని" కేటీఆర్ హెచ్చరించారు.మరోవైపు మాజీ మంత్రులపై దాడులు చేసింది తాము కాదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంటున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకులు బురద రాజకీయం చేస్తున్నారని.. ఇలాంటి సమయంలో ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఏంటని వారు అంటున్నారు. చరిత్రలో కనివిని ఎరుగని స్థాయిలో వరద వచ్చిందని.. అయినప్పటికీ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పనిచేస్తోందని వారు వివరించారు. ప్రభుత్వంపై చరకబారు విమర్శలు చేస్తే.. వాటికి సరైన స్థాయిలో సమాధానం చెబుతామని వారు పేర్కొంటున్నారు.

# జియో ట్యాగింగ్ ద్వారా పశుగణన




**వరంగల్ :** జియో ట్యాగింగ్ ద్వారా పశు గణన కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ చేపట్టనుంది. ఇందు కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పశువైద్యశాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జనాభా గణన లాగే పశువుల గణన కూడా చేపట్టి గణాంకాలను ప్రభుత్వానికి నివేదించనున్నారు.సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి ప్రతీ గ్రామపంచాయతీలో ఎన్ని పశువులు ఉన్నాయి.. వాటి వివరాలు నమోదు చేసుకునేలా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. రెండు రోజుల్లో శిక్షణ అనంతరం.. ఒకటో తేదీ నుండి గ్రామాల వారిగా పశువుల లెక్క పకడ్బందీగా తేల్చనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేకమైన మార్గదర్శకాలు, విధి విధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతీ ఐదు సంవత్సరాలకు ఒకసారి పశుగణన చేపట్టనుండగా.. కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం రెండో సారి చేపట్టనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పశు గణన కార్యక్రమం 21వది కావడం గమనార్హం. 2019లో జియో ట్యాగింగ్ ద్వారా చేపట్టిన పశుగణన అనంతరం.. ఆధునిక సాంకేతిక సమాచారంతో ప్రత్యేక యాప్‌లో పశువుల లెక్కపై వివరాలు నమోదు చేయనున్నారు. పశువులను లెక్కించడానికి ఈసారి మొబైల్ యాప్‌ను వినియోగించనున్నారు. ఈయాప్‌ను ఎలా నియోగించాలో, ఇంటింటికి వెళ్లి ఎలా వివరించాలోనన్న వివరాలపై ప్రత్యేకంగా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లక శిక్షణ ఇస్తున్నారు.రెండు మూడు రోజుల శిక్షణ అనంతరం క్షేత్రస్తాయిలో గ్రామాల వారిగా పశువుల సంఖ్య ఎంత, గతంలో కంటే గ్రామాల వారిగా ఎంత పశువులు సంతతి పెరిగింది అన్న అంశాలపై వివరాలు సేకరించనున్నారు. దేశవ్యాప్తంగా సెప్టెంబర్ ఒకటి నుండి పశు గణన కార్యక్రమం చేపట్టనుండగా.. ఎన్యుమరేటర్లు యాప్‌లో నమోదు కోసం ప్రతీ ఇంటికి వెళ్లి వివరాలు సేకరిస్తారు. ఈ మొబైల్ యాప్‌లో ఇంటి యజమాని వివరాలతో పాటు యజమానికి ఉన్న భూమి వివరాలు, పశువుల వివరాలు, పాడి పశువులు ఎన్ని, జెర్సీ, దేశీ ఆవులు, గేదెలు, గొర్రె లు, మేకలు, తదితర పాడి పరిశ్రమకు సంబంధించి వివరాలు ప్రత్యేకంగా సేకరించనున్నారు.ఆ తర్వాత వి వరాలను యాప్‌లో నమోదు చేయనున్నారు. ఆడ, మగ వివరాలతో పాటు పశువుల వయస్సు, పాలు ఇచ్చే పశువుల సంఖ్యను నమోదు చేయనున్నారు. యాప్‌లో ఉండే ప్రతీ అంశానికి సంబంధించి రైతుల నుండి సమాచారం సేకరిస్తామని.. స్థానిక పశువైద్యశాఖాధికారులు తెలిపారు.ఉమ్మడి జిల్లాలో 435 మంది ఎన్యుమరేటర్లు ఉన్నారు. వారికి మొబైల్ యాప్‌లో నమోదుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పశుగణన లెక్కించేందుకు ఎన్యుమరేటర్సే కీలకంగా మారనున్నారు. పశుసంవర్ధక శాఖలోని సిబ్బంది క్షేత్రస్థాయిలో పశువుల సంఖ్యపై లెక్క తేల్చనున్నారు. నాలుగు నెలల పాటు పశు గణన కార్యక్రమం పూర్తి చేసి.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంఖ్యను చెప్పనున్నారు. జిల్లాల వారిగా విభజించి ప్రభుత్వానికి నివేదించనున్నారు. నెలకు కనీసం వెయ్యి నుండి పదిహేను వందల వరకు ఇళ్లకు వెళ్లి పశువుల సంఖ్య వివరాలు యాప్‌లో నమోదు చేయనున్నారు.కీలకంగా భావిస్తున్న ఎన్యుమరేటర్లకు.. ఒక్కో ఇంటికి తొమ్మిది రూపాయల 50 పైసలు చొప్పున భృతి చెల్లించనున్నారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు 4500ల కుటుంబాలను అప్పగించి.. పశు గణణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లోని పశుసంవర్ధక శాఖలో పనిచేసే సిబ్బందికి.. బాధ్యతలు అప్పగించి ఈ ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# పట్టించుకోని కొడుకు... గిఫ్ట్ డీడ్ రద్దు చేసిన కలెక్టర్




**కరీంనగర్ :** కడుపున పుట్టిన పిల్లలకు ఎలాంటి కష్టం రాకూడదని.. తల్లిదండ్రులు చెమటోడ్చుతుంటారు. ఏ లోటు రాకుండా.. మంచి చదువులు చెప్పించి.. ప్రయోజకులను చేసేందుకు రక్తం దారపోస్తుంటారు. జీవితంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ తమ సంతానానికి కష్టమనేదే తెలియకుండా ఉండాలని.. ఎవరికీ చేయి చాచకుండా ఉండాలని.. కడుపు కట్టుకుని రూపాయి రూపాయి కూడబెట్టి ఆస్తులు కట్టబెడుతుంటారు. కడుపున పుట్టిన వారికి కోసం ఇన్ని చేస్తే.. చివరికి ఆ కన్నవారిని మిగిలేది.. వారి పిల్లల నుంచి ఈసడింపులు, వివక్షలే. ఆఖరి రోజుల్లో కనీసం వారిని అక్కున చేర్చుకుని.. నాలుగు ముద్దలు పెట్టి ఆకలి తీర్చేందుకు కూడా ఇష్టపడని రోజులు దాపురించాయి. అలాంటి ఓ కొడుకుకు.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దిమ్మతిరిగేలా బుద్ధి చెప్పారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పైడిచింతలపల్లి గ్రామానికి చెందిన గడ్డం బాపురెడ్డి తన కుమారుడైన గడ్డం స్వామిరెడ్డికి వివిధ సర్వే నంబర్లలోని తనకున్న 6 ఎకరాల 5 గుంటల భూమిని గిఫ్ట్ డీడ్ చేశారు. అయితే.. జీవితంలో స్థిరపడిన ఆ కుమారుడు మాత్రం.. తనకు అన్నీ చేకూర్చిన తండ్రి బాగోగులు మాత్రం కొంతకాలంగా చూసుకోవట్లేదు. అయితే.. తన దగ్గరున్నది అమ్ముకునైనా చివరివరకు ఎవరి మీద ఆధారపడకుండా బతుకుదామనుకుంటే.. ఉన్నదంతా కొడుకుకే రాసిచ్చేయటంతో.. ఆ తండ్రికి వేరే దారి లేకుండా పోయింది. దీంతో.. తన బాగోగులు చూసుకోవట్లేదని కొడుకుపై పెద్దపల్లి ఆర్డీవోకు బాపురెడ్డి ఫిర్యాదు చేశాడు.దీంతో ఆ తండ్రి ఇచ్చిన విచారణ చేపట్టిన ఆర్డీవో.. స్వామిరెడ్డికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా కొడుకు ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో విసిగిపోయిన బాపురెడ్డి.. గతంలో తన కొడుకు పేరిట చేసిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేయాలంటూ దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తును అప్పీలుగా స్వీకరించి ఇరు వర్గాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇద్దరిని పిలిచి కలెక్టర్ కార్యాలయంలో విచారణ జరిపారు. ఆర్డీవో ఉత్తర్వుల అమల్లో స్వామిరెడ్డి నిర్లక్ష్యం వహించినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష నిర్ధారించారు.దీంతో.. వయోవృద్ధుల సంక్షేమ చట్టం–2007 ప్రకారం గడ్డం బాపురెడ్డి కొడుకు పేరిట చేసిన గిఫ్ట్ డీడ్ను రద్దు చేసి తిరిగి తండ్రి పేరిట బదిలీ చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష నిర్ణయించారు. అలాగే తండ్రి పోషణకు ప్రతి నెలా రూ. 10 వేలు ఆయన బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కుమారుడు స్వామిరెడ్డితో పాటు కుమార్తె సింగిరెడ్డి లతను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.తల్లి దండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన బాధ్యత అందరు సంతానంపై ఉంటుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.